స్టీఫెన్ బార్ట్‌లెట్.. ఉబెర్, ఆపిల్, టిక్‌టాక్, కోకకోలా, అమెజాన్.. తదితర సంస్థలకు మార్కెటింగ్ గురువు. ఆయన సీఈవోగా, వ్యవస్థాపకుడిగా, బోర్డ్ మెంబర్‌గా వ్యవహరిస్తున్న కంపెనీల మొత్తం టర్నోవర్ బిలియన్ డాలర్ల పైమాటే. 'ఫ్లయిట్ స్టోరీ' పేరుతో ఓ మార్కెటింగ్ ఏజెన్సీని కూడా నడుపుతున్నారు. గత నాలుగేండ్లుగా ప్రపంచంలో అత్యంత విజయవంతులను ఇంటర్వ్యూ చేస్తున్నారు. దీనికి సంబంధించి ఆయన దగ్గర ఏడువందల గంటల రికార్డింగ్ ఉంది. ఆ అనుభవ సారమే 'ద డైరీ ఆఫ్ ఎ సీఈవో'. అందులోని జీవిత, వ్యాపార విజయ రహస్యాలకు సంక్షిప్త రూపమే ఈ వ్యాసం.

కవర్ స్టోరీ



# ఒక సీఈవో.. డైరీ!

ఇందులో వ్యూహాలు ఉండవు. నిజానికి స్ట్రాటజీ జీవితకాలం అతి తక్కువ.
ఒకసారి పనిచేసిన వ్యూహం మరో సందర్భంలో బెడిసికొట్టవచ్చు.
ఇదొక జీవిత సత్యాల సమాహారం. కుటుంబం నుంచి ప్రపంచం వరకు..
దేనికైనా అన్వయించుకోవచ్చు. మీరు కార్పొరేట్ లీడర్ కావచ్చు, మున్సిపల్ కార్పొరేటరూ కావచ్చు. సామాన్యుడు కావచ్చు.
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) కావచ్చు. ఈ సూత్రాల్ని ఎవరైనా అనుసరించవచ్చు. మీకంటూ ఓ కంపెనీ ఉంటే..
ఆ కంపెనీకి సీఈవో అవుతారు. ఏ కంపెనీ లేకపోయినా మీ జీవితానికి మాత్రం మీరే సీఈవో. అంతే తేడా! ఇందులో
సైకాలజీ ఉంది. సైన్స్ ఉంది. పదివేలమంది జీవితానుభవాల సారం ఉంది. చదవండి. అర్థం చేసుకోండి. ఆచరించండి.